క్లుప్తంగా

క్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకం



వర్ని: ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకాలని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం వర్ని మండలం సత్యనారాయణపురంలో రూ. పది లక్షల వ్యయంతో నిర్మించిన సీఎస్ఐ చర్చిని ప్రారంభించారు. నాయకులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

సీఎంకు మెమోరాండం పంపాలని వినతి



వేల్పూర్: ఉద్యోగ, ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు సీఎం రేవంత్‌రెడ్డి పరిష్కరించాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్ నాయకులు గురువారం వేల్పూర్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.సత్యానంద్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. మల్లేశ్, జిల్లా నాయకుడు దాసు పాల్గొన్నారు.

బాల్కొండలో..

బాల్కొండ: ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి సభ్యులు తహసీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు రమేశ్, శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి, యూటీఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

బాల్కొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వేణుప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బొటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, ఇంగ్లిష్, తెలుగు, కామర్స్ సబ్జెక్ట్‌లలో బోధించేందుకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ ఉతీర్ణులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. కళాశాలలో 26 వరకు దరఖాస్తులను సమర్పించాలని, 28న జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాలలో డెమోకు హాజరు కావాలని కోరారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



వేల్పూర్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. వేల్పూర్ మండలం జాన్కంపేట్‌లో కాంగ్రెస్ నాయకులు వనమహోత్సవంలో భాగంగా గురువారం మొక్కలు నాటారు. వనమహోత్సవంలో ఇంటింటికి పంపిణీ చేసిన మొక్కలను ప్రతి ఒక్కరు నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగు అనిల్‌గౌడ్, నాయకులు జేమ్స్ గంగారెడ్డి, సొడ శ్రీనివాస్, కిశోర్‌గౌడ్, సొడ జయరాజ్, వినోద్, సురేశ్, ఈజీఎస్ ఎఫ్ఏ మరియ పాల్గొన్నారు.

దుకాణదారులు అద్దె బకాయిలు చెల్లించాలి



బోధన్‌టౌన్: బోధన్ మున్సిపల్‌కు చెందిన దుకాణదారులు వెంటనే అద్దె బకాయిలు చెల్లించాలని లేదంటే దుకాణాలను సీజ్ చేస్తామని కమిషనర్ జాదవ్‌కృష్ణ హెచ్చరించారు. గురువారం కమిషనర్‌తో పాటు అధికారులు, సిబ్బంది పట్టణంలోని వీక్లీ మార్కెట్ ఉన్న దుకాణాల్లో అద్దె బకాయిలు వసూలు చేశారు. అద్దె చెల్లించని దుకాణాన్ని సీజ్ చేశారు. కమిషనర్ వెంట ఆర్‌వో సుధాకర్, బిల్ కలెక్టర్ శంకర్‌గౌడ్ సిబ్బంది ఉన్నారు.

బల్దియాలో కంట్రోల్ రూం ఏర్పాటు

బోధన్‌టౌన్: భారీ వర్షాల కారణంగా అత్యవసర సమయంలో ప్రజలు సంప్రదించడానికి బల్దియా కార్యాలయంలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ జాదవ్ కృష్ణ గురువారం తెలిపారు. ప్రజలు పారిశుద్ధ్య సమస్యల పై పారిశుద్ధ్య 7794028429, 99515 51304, విద్యుద్దీపాలపై సమస్యలపై 8328661191, 8019403471, నీటి సరఫరా విభాగం సమస్యలపై 8121196885, 9381195105, శిథిలావస్థల భవనాల గురించి 63017077191, 7337044217, 9542278933, కార్యాలయ కంట్రోల్ కోసం 98480 36654, 8106847169, 96031068379 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఆశలు చిగురించేలా..!

- విస్తరంగా కురిసిన వర్షం
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



రెంజర్లలో కేజ్‌వీల్స్‌తో దమ్ము చేస్తున్న పొలం

బాల్కొండ: ప్రసుత ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి వర్షాలు లేక పోవడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందారు. ఈ సారి వరి పంటను సాగు చేస్తామో లేదో అంటు ఆవేదన చెందారు. కానీ బుధవారం రాత్రి మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. అంతేకాకుండా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ సూచనలు చేయడంతో రైతులు సాగుకు సన్నద్ధమవుతున్నారు. భారీ వర్షం కురవడంతో ప్రధాన పొలాల్లో నీళ్లు ఎక్కువగా చేరింది. దీంతో రైతులు ప్రధాన పొలాలను కేజ్‌వీల్స్‌తో దమ్ము చేస్తున్నారు. రెండు రోజులు ఇలాగే వర్షాలు కురిస్తే వరి నాట్లు వేయవచ్చని రైతులు పేర్కొంటున్నారు.

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీటి ఆధారంగా పంటలను సాగు చేసే రైతులు ఇప్పటి వరకు వరి నాట్లు వేయలేదు. వర్షం కురవడంతో అన్నదాతల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

నారుకు ప్రాణం..

వరి నాట్లు వేసేందుకు రైతులు గత నెల రోజుల క్రితమే వరి నారు మడులను సిద్ధం చేశారు. కానీ వర్షాలు కురవక పోవడంతో నారు మడులను కాపాడుకునేందుకు రైతులు బిందెలతో నీళ్లు పోసి రక్షించారు. ప్రస్తుతం వర్షం కురవడంతో నారుకు ప్రాణం పోసినట్లయింది. ఆరుతడి పంటలు మక్క, సోయా పంటలకు కూడా నీటి తిప్పలు తప్పిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరింత భారీ వర్షాలు కురిసి శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిండుకుండలా మారేలా చూడాలని రైతులు భగవంతుడిని వేడుకుంటున్నారు.

పొలాల్లో నీరు చేరుతోంది

బుధవారం కురిసిన వర్షంతో పంటలకు ఎంతో మేలు కలుగుతోంది. కురిసిన వర్షంతో పొలాల్లో నీరు ఎక్కువగా చేరుతోంది. దీంతో వరి వేసేందుకు సిద్ధమవుతున్నాం. ఎక్కువగా వానలు కురిసి ప్రాజెక్ట్ వెంటనే నిండాలి. – రాజన్న, రైతు, రెంజర్ల

మైనర్లు వాహనాలు నడపొద్దు



చందూర్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ



ఆర్మూర్‌లో..

వర్ని: మైనర్లు వాహనాలను నడపొద్దని అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే మైనర్లతోపాటు వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ అన్నారు. గురువారం చందూరు మండల కేంద్రంలోని ఓ ప్రయివేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. వాహనదారులు తమ వాహన ధ్రువపత్రాలను తమ వద్ద ఉంచుకోవాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. బోధన్ ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, హెచ్‌ఎం మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో..

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని సీవీఆర్ జూనియర్ కళాశాలలో పోలీస్ కళాబృందం, ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రఘుపతి, సీవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వినోద్, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఆర్మూర్‌టౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ నూతన కార్యవర్గం గురువారం ఎన్నికైంది. ఆర్మూర్ పట్టణంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో ఎన్నికలు చేపట్టారు. అధ్యక్షుడిగా ఆకుల రాజు, కార్యదర్శిగా శ్రీనివాస్, ట్రెజరర్‌గా దాసరి గోపికృష్ణ, సభ్యులుగా గుద్దేటి మహేశ్, నర్మె నవీన్, డాక్టర్ ఆది శ్రీనివాస్, బచ్చేవాల్ వేణుగోపాల్, డాక్టర్ ఎ.అజయ్, అరుణ్, గంగారెడ్డి, డాక్టర్ విఠల్, డాక్టర్ యాదగిరిగౌడ్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గంతో ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఫస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ విజయలక్ష్మి, సెకండ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నర్సింహరాజు, శ్యామ్, సుదీర్ బాబు, చెరుకు పృథ్వీరాజ్, చెపూర్ గణేశ్, పొల్కం వేణు, గుజరాతీ ప్రకాశ్, దాచేపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి



అధికారులతో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

మాక్లూర్: అధికారులు సమన్వయంతో పనిచేయాలని అడిట్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్, మండల స్పెషల్ అధికారి విజయ్‌కుమార్ సూచించారు. గురువారం మాక్లూర్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో అన్నిశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖల వారిగా అధికారులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలతో కార్యాలయాలకు వచ్చే ప్రజలకు చేయాల్సిన పనులు చేసి పెట్టాలన్నారు. నిబంధనలను అతిక్రమించి విధులు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంపీడీవో బ్రహ్మానందం, తహసీల్దార్ శేఖర్, ఎంపీవో శ్రీనివాస్, మండల వైద్యాధికారి రవిశంకర్, ఎస్సై రాజశేఖర్, మండల వ్యవసాయాధికారి పద్మ, పశువైద్యులు కిరణ్‌దేశ్‌పాండే, ఉమాసహేర్, పంచాయతీరాజ్ ఏఈ సాయిసూర్య, డిప్యూటీ తహసీల్దార్ పద్మ, అధికారులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి



కాలనీవాసులకు మొక్కలు పంపిణీ చేస్తున్న మాజీ కౌన్సిలర్ సంగీత

ఆర్మూర్‌టౌన్: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని మాజీ కౌన్సిలర్ ఖాందేష్ సంగీత అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని రెండవ వార్డులో వనమహోత్సవంలో భాగంగా కాలనీలో మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. రానున్న తరాలకు మంచి వాతవరణం అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఖాందేష్ సత్యం, మక్కల సాయినాథ్, ప్రశాంత్, నరేశ్, సుధాకర్, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ శివారులో రోడ్డుపై నిలిచిన వరద



చెరువును తలపిస్తున్న రోడ్డు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణ శివారులోని దార్ల హనుమన్ సమీపానికి వెళ్లే రోడ్డు వర్షం కురిస్తే చెరువును తలపిస్తోంది. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రోడ్డు అంతా జలమయం కావడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. అంతేకాకుండా రోడ్డుపై పెద్ద గుంతలాగా ఉండటంతో వరద నిల్వ ఉంటోంది. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇకనైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డుపై నిలిచి ఉన్న నీటిని తొలగించేలా మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

బస్టాండ్ ప్రహరీకి గేట్లు ఏర్పాటు చేయాలి



డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ బస్టాండ్ ఆవరణలో నిర్మిస్తున్న ప్రహరీ నిర్మాణానికి రెండు గేట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి డిపో మేనేజర్ రవికుమార్‌కు నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. పోలీస్‌స్టేషన్, విద్యాసంస్థలు, ప్రైవేట్ ఆస్పత్రులు, విద్యానగర్, జర్నలిస్టు కాలనీ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు ప్రహరీ నిర్మిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, ద్యాగ ఉదయ్, ఆకుల శీను, జాగిర్దర్ శీను, ఉదయ్‌గౌడ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి



గ్రంథాలయానికి కంప్యూటర్లు అందజేస్తున్న రాజారాంయాదవ్

ఆర్మూర్‌టౌన్: పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని సిద్ధార్థ డిగ్రీ కాలేజ్ చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకుడు రాజారామ్ యాదవ్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని గ్రంథాలయానికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా రాజారామ్ యాదవ్ రెండు కంప్యూటర్లను గురువారం అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ పాలకురాలు వరలక్ష్మి, సిద్ధార్థ కళాశాల డైరెక్టర్ నవీన్ యాదవ్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

- అడిషనల్ కలెక్టర్ అంకిత్



ఆర్మూర్ ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. తరగతి గదులకు వెళ్లి ఉపాధ్యాయులు ఏ విధంగా బోధిస్తున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటశాల, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ రాజు, పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

పెర్కిట్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అడిషనల్ కలెక్టర్ అంకిత్ అన్నారు. ఆర్మూర్ మండలం పిప్రి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థుల పఠన సామర్థ్యాలను పరీక్షించారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం పాఠశాల పరిసరాలను, ఎండీఎం నిర్వహణను పరిశీలించారు. ఎంపీడీవో శివాజీ, ఎంపీవో శ్రీనివాస్, హెచ్‌ఎం విశ్వనాథ్, జీపీ కార్యదర్శి, ఉపాధ్యాయులు ఉన్నారు.

పాఠశాలల నిర్వహణపై సబ్‌కలెక్టర్ సమీక్ష



అధికారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో

బోధన్: పాఠశాల నిర్వహణ, పర్యవేక్షణ వ్యవస్థ బలోపేతం అంశాలపై గురువారం పట్టణ కేంద్రంలోని తన కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో మండల విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. పాఠశాలల నిర్వహణపై పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను గుర్తించేందుకు బేస్‌లైన్ పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎంఈవోలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పర్యవేక్షణకు పాఠశాలలను కచ్చితంగా సందర్శించాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో ఎంఈవోలు నాగయ్య, శివలింగ్ గాలప్ప, ఆంజనేయులు, రాజీమంజూష పాల్గొన్నారు.

ఎస్‌హెచ్‌జీలను ప్రోత్సహించాలి

బోధన్: పట్టణ మెప్మా పరిధిలోని ఎస్‌హెచ్‌జీ మహిళలు ఉపాధి కోసం పరిశుభ్రత, పోషకాలతో తయారు చేస్తున్న వివిధ రకాల తినుబండారాలు, స్వీట్లకు మరింత ఆదరణ లభించేలా ప్రోత్సహించాలని సబ్ కలెక్టర్ వికాస్ మహతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రభుత్వ శాఖల అధికారులకు సూచించారు. జాతీయ పండుగలు ఇతర ప్రత్యేక సందర్భాల్లో నిర్వహించే వేడుకుల సందర్భంగా ప్రైవేట్ వ్యాపార సంస్థలకు బదులు ఎస్‌హెచ్‌జీ మహిళలు తయారు చేసిన వాటికి ఆదరణ ఇవ్వాలని పేర్కొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



గురుకుల పాఠశాల ఆవరణను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి

బాల్కొండ: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని బాల్కొండ మండల ప్రత్యేకాధికారి రసూల్‌బీ సూచించారు. గురువారం బాల్కొండ మండల కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, వంట గదిని పరిశీలించారు. సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మండలంలోని కిసాన్‌నగర్‌లో వన హోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఎంపీవో గంగామోహన్, ఏపీవో ఇందిరా, ప్రిన్సిపాల్ చందన తదితరులు పాల్గొన్నారు.

పోచంపాడ్‌లో..

మెండోరా మండలం పోచంపాడ్‌లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి రాకేశ్ పరిశీలించారు. వంట గదిని పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. హెల్త్ సూపర్ వైజర్ మురళి, ప్రిన్సిపాల్ గోదావరి, సిబ్బంది ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి



మాట్లాడుతున్న కలిగోట గంగాధర్

మాక్లూర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అందుకు ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. గురువారం మండలంలోని అడవి మామిడిపల్లిలో ఉన్న జిల్లా వంజరి సంఘ భవనంలో పార్టీ మండల అధ్యక్షురాలు మదారి మమత రాజేశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ మండల సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రత్యర్థి పార్టీల ఎత్తుగడలను చిత్తుచేస్తూ ముందుకుసాగాలన్నారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తను గుర్తించి తగిన అవకాశాలు కల్పిస్తామన్నారు. నాయకులు గంగోనే సంతోష్, గోవూరు ఒడ్డెన్న, బడుగు సత్యం, అనిల్ కులకర్ణి, చింత ప్రవీణ్‌రెడ్డి, ఎం గంగాధర్, డి రమేశ్, గంగోనే వినోద్, ముప్పా గంగారెడ్డి, రాజేందర్ రెడ్డి, సంజీవ్‌యాదవ్, సురేశ్‌నాయక్, రవియాదవ్, జి మహేశ్, ధర్మపతి, దామ రాజేశ్వర్, ఆర్మూర్ ఒడ్డెన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేటీఆర్ జన్మదిన వేడుకలు



ఎడపల్లిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

బోధన్/ బాల్కొండ/ రుద్రూర్: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఎడపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్,నాయకులు మాణిక్యాల సత్యాగౌడ్, శ్రీరాం, గడ్డం శ్రీనివాస్, అరుగుల నాగరాజు, బట్టు హన్మాండ్లు, మహబూబ్, మల్కస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు. బాల్కొండలో పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురాజ్‌రెడ్డి, కన్న పోశెట్టి, సాగర్ యాదవ్, ప్రసాద్, మానేటి నాగాభూషణం తదితరులు పాల్గొన్నారు. రుద్రూర్‌లో పార్టీ మండల ఇన్‌చార్జి గాండ్ల మధు, నాయకులు సాయికుమార్, బొట్టె గజేందర్, డార్ సాయిలు, మతిన్ తదితరులు పాల్గొన్నారు. పోతంగల్‌లో పార్టీ మండల సీనియర్ నాయకులు మోరే కిషన్, గౌతమ్ కుమార్, సమీర్, ఫారుక్, శ్రీనివాస్ గౌడ్, దేవేందర్, మారుతి పటేల్, యువ నాయకులు అరవింద్, సంతోష్, గంగ ప్రసాద్ గౌడ్, అహ్మద్, ఆంజనేయులు, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

బాల్కొండ: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని మెండోరా ఎస్సై సుహాసిని సూచించారు. గురువారం మండలంలోని పోచంపాడ్‌లో పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులతో మత్తు పదార్థాల నియంత్రణపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేశ్, గంగారెడ్డి, చందు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

రుద్రూర్: విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని కోటగిరి ఎస్సై సునీల్ సూచించారు. పొతంగల్ మండల కేంద్రంలో హై స్కూల్ విద్యార్థులకు గురువారం మాదకద్రవ్యాలు ఇతర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

బాల్కొండ: మహిళలు, విద్యార్థినులపై ఎవరైనా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ఆర్మూర్ సబ్ డివిజన్ షీ టీం సభ్యులు విఘ్నేశ్, సుమతి అన్నారు. గురువారం బాల్కొండ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ క్రైం, మహిళలను వేధిస్తే చేపట్టే చర్యల గురించి వివరించారు. ఎవరైనా మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే డయల్ 100 కి సమాచారం అందించాలన్నారు. అనంతరం క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

బోధన్: ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటిని పరిష్కరిస్తూ మెరుగైన సేవలందించాలని సాలూర మండల ప్రత్యేక అధికారి సురేశ్ కుమార్ మండల అధికారులకు సూచించారు. గురువారం సాలూర మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో ఇందిర్మ ఇళ్ల పథకం పురోగతి, కొత్త రేషన్ కార్డులు జారీ ప్రక్రియ, ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సహం, సీజనల్ వ్యాధుల నియంత్రణ అంశాలపై సమీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ శశిభూషణ్, హౌసింగ్, పీఆర్, అగ్రికల్చర్ అధికారులు, పీహెచ్‌సీ వైద్యుడు తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ ప్రాధాన్యతను గుర్తించాలి

ఆర్మూర్: తెలంగాణ సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో అందించే ఉచిత ఫిజియోథెరపీ సేవల ప్రాధాన్యతను గుర్తించి వైకల్యంతో బాధపడే పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్మూర్ ఎంఈవో రాజగంగారాం సూచించారు. ఆర్మూర్ పట్టణంలోని భవిత కేంద్రంలో ఉచిత ఫిజియోథెరపీ శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఫిజియోథెరపీస్ట్ అరుణ చిన్నారులకు వ్యాయామం చేయించారు. శిబిరంలో ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్‌పర్సన్ కిషన్, సురేశ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ అలేఖ్య, ఆపరేటర్ రఘు, మెసెంజర్ రవి, సీజీవీ కవిత తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ల వితరణ

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బాల్కొండ మండలం చిట్టాపూర్‌కు చెందిన ఏనుగు దయానంద్‌రెడ్డి అందించిన కంప్యూటర్లు, ప్రింటర్లను పాఠశాల ఉపాధ్యాయులకు ఆయన ప్రతినిధులు గురువారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ న్యావనంది గణేశ్, హెచ్‌ఎం గంగారాం, పీడీ రాజుకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.